**Eenadu 06/02/2011, Sunday**




లింగ వివక్షను రూపుమాపడంలో కృషి చేస్తున్న తెలుగు టీవీ ఛానెళ్లకు యునిసెఫ్ అవార్డ్స్-2011 పేరిట పురస్కారాలను అందించారు. పంజాగుట్టలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ సోషల్ సర్వీస్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలతో అక్కినేని నాగేశ్వరరావు, ఉప సభాపతి నాదేండ్ల మనోహర్, రమాదేవి, మాథూర్, అమల

ఈనాడు. ఆదివారం ఫిబ్రవరి 6, 2011




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అక్కినేని నాగేశ్వరరావు

# ప్రసార మాధ్యమాలది మహత్తరశక్తి

- యూనిసెఫ్ పురస్కారోత్సవంలో అక్కినేని వ్యాఖ్య
- ఈటీవీ-2కు ఉత్తమ ప్రేరణ అవార్డు

హైదరాబాద్, న్యూస్‌టుడే: సామాజిక స్పృహను కలిగించి, విస్తృతంగా ప్రచారం చేసే మహత్తరమైన శక్తి కేవలం ప్రసార దృశ్య మాధ్యమాలైన ఛానళ్లకే ఉందని సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారు. ఆడపిల్లలు, మహిళా సమస్యలపై కార్యక్రమాలను ప్రసారం చేసిన తెలుగు ఛానళ్లకు శనివారం యూనిసెఫ్ అవార్డుల అందజేసింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఇప్పటికీ వరకట్న దురాచారం కొనసాగుతుండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. యూనిసెఫ్, సీఎంఎస్‌లు సంయుక్తంగా 2011 సంవత్సరానికి అవార్డులు ప్రకటించారు. కర్ణాటక మాజీ గవర్నర్ రమాదేవి ఆధ్వర్యంలో అయిదుగురు సభ్యుల జ్యూరీ ఈ అవార్డులను ప్రకటించింది. యూనిసెఫ్ పురస్కారాల జాబితాలో ఈటీవీ-2కు స్పెషల్ జ్యూరీ అవార్డు దక్కింది. 'అక్కా అమ్మ' శీర్షికన ప్రసారమైన కార్యక్రమం మహిళల్లో ప్రేరణ నింపే ఉత్తమ కథనంగా ఎంపికైంది. వివిధ విభాగాల్లో పలు ఛానళ్లు పురస్కారాలను పొందాయి. డిప్యూటీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, అక్కినేని అమల, యూనిసెఫ్ క్షేత్ర కార్యాలయ చీఫ్ యోగేంద్ర మాథుర్, సీఎంఎస్ డైరెక్టర్ వాసంతిలు పురస్కారాలను అందజేశారు.

**Visual media's power is immense:** *Akkineni Nageswara Rao in UNICEF Award presentation* Hyderabad, Feb 5 (News Today) Film artiste Mr. Akkineni Nageswara Rao has said that only TV channels and the Visual Media have the immense power of creating social awareness. The UNICEF has presented awards to TV Channels which have telecast documentaries on girl children and women's problems here on Saturday. Speaking as the Chief Guest in the programme, Mr. Nageswara Rao has lamented that the evil of dowry was still continuing.

UNICEF and CMS have given away these awards jointly. A five-member jury headed by Mrs. Rama Devi, former Governor of Karnataka has announced these awards for the year 2011. ETV – 2 has received the Special Jury Award for 'Akka Amma,' a programme telecast by it. It was adjudged as the most inspiring programme for women. Various channels received awards under different categories. Assembly Deputy Speaker Mr. Nadendla Manohar, Mrs. Akkineni Amala, UNICEF Field Office Chief Mr. Yogendra Mathur and CMS Director Mrs. Vasanti have presented these awards.

………..

**Vaartha, 06/02/2011, Sunday**

# మంచిని ప్రచారం చేయండి

వార్త, 06/02/2011, ఆదివారం

## మీడియాకు ఏఎన్ఆర్ హితవు

**ప్రభాతవార్త, సిటీబ్యూరో,హైదరాబాద్, ఫిబ్రవరి 5 :** సమాజంలో చెడు దానంతట అదే ప్రచారమవుతుందని, మంచిని ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆ బాధ్యతను మీడియా నిర్వర్తించాలని పద్మ విభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వర్‌రావు హితవు పలికారు.

నగరంలోని సెస్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన యునిసెఫ్ అవార్డుల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఛానళ్ళకు పోటీపెట్టి ఆడపిల్లల సమస్యలపై ప్రచారమైన కథనాలకు అవార్డుల ప్రధానం చేయడం వెనుక భావం ఇదేనని ఆయన పేర్కొన్నారు. యునిసెఫ్ అవార్డులు ఛానళ్ళ బాధ్యతలను మరింత పెంచాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లోను పురోగమించడానికి తోడ్పడాలన్నారు. తల్లి తన పిల్లలను పాలిచ్చి పెంచుతుందని ఆ పాలలో రోగ నిరోధక శక్తి ఎంతో ఉండి జీవితాంతం రక్షిస్తుందన్నారు. అంటే మాతృమూర్తి మన జీవితాలకు మార్గదర్శి అన్నారు.

అందుకే మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కొందరు మహిళలు తమ అందాలు పాడవుతాయని పిల్లలకు పాలివ్వడానికి జంకుతారని, అది మంచి పద్ధతి కాదన్నారు.

పిల్లలకు తల్లి పాలే శ్రేయస్కరమైన వన్నారు. ఇక ఛానళ్ళ మధ్య పోటీ గురించి చెబుతూ మనం ఒక్క మాట పొరపాటున జారినా అన్ని ఛానళ్ళలో మారుమ్రోగుతుందన్నారు. అందుకే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆచితూచి మాట్లాడాల్సి వస్తుందన్నారు. తనకు ఎన్.టి.ఆర్. సినిమా రంగంలో పోటీ రావడం వల్లనే తాను అభివృద్ధి చెందానన్నారు. నా అభివృద్ధి వెనుక ఎన్.టి.ఆర్. ఉన్నాడని పలు సభల్లో నేను చెప్పేవాడినన్నారు. తాను మొదటి నుంచి కూడా మహిళల పక్షపాతినన్నారు. తన నటజీవితం ఆడ వేషాలతోనే ప్రారంభమైందన్నారు. అందుకే బహుశా మహిళల పట్ల అభిమానమని పేర్కొన్నారు. మదర్‌టంగ్, మదర్ కంట్రీ అంటారని కాబట్టే మన ఉనికిని తెలిపేది తల్లి అని గుర్తెరగాలన్నారు. పోటీలలో గెలుపొందిన ఛానళ్ళకు ఆయన అభినందనలు తెలిపారు.

అవార్డుల జ్యూరీ ఛైర్ పర్సన్, మాజీ గవర్నర్ వి.ఎస్.రమాదేవి మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న వివక్షను ప్రజలకు తెలియచెప్పాలనే ఉద్దేశ్యంతోనే ఈ అవార్డులు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీనివల్ల ప్రజల్లో కొంత చైతన్యం వస్తుందన్నారు. వీటిని మరింత మెరుగుపరుస్తామన్నారు. జూరీ సభ్యులు ఎంతో శ్రమించి 27 గంటల పాటు తిలకించి ఈ అవార్డులు ఎంపిక చేశారన్నారు. మొత్తం 18 ఛానళ్ళు పాల్గొనగా ఇందులో 12 న్యూస్ ఛానళ్ళు ఉన్నాయన్నారు. వీటిని పరిశీలించి అవార్డులకు ఎంపిక చేసిన జాబితాను ఆమె ప్రకటించారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లల సమస్యలపై తాము చట్టాలు చేసినంత మాత్రాన సరిపోదని, దానికి తగిన ప్రచారం ఉండి, సమాజంలో చైతన్యం వచ్చినప్పుడే అవి అమలవుతాయన్నారు. సమాజంలో మార్పు కోసం యునిసెఫ్ అవార్డుల పేరుతో మహిళల సమస్యలను వెలుగులోకి తెస్తున్నందుకు ఆయన అభినందించారు. సి.ఎం.ఎస్. డైరెక్టర్ వాసంతి మాట్లాడుతూ బాలికల విషయంలో తెలుగు ఛానళ్ళు స్పందించిన తీరు ఎంతో బాగుందన్నారు. యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీసర్ యోగేంద్ర మాథుర్ మాట్లాడుతూ మహిళలు, బాలికల సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికే ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఖ్యాతిగాన్ ఛైర్‌పర్సన్ అక్కినేని అమల మాట్లాడుతూ బాలికలు తమ సమస్యలపై స్పందించిన తీరు తనను అబ్బురపరచిందన్నారు. యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీసర్ వికాస్‌వర్మ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం అవార్డులకు ఎంపికైన ఛానళ్ళ పక్షాన ప్రతినిధులకు అవార్డులను అందచేశారు.



సభలో మాట్లాడుతున్న అక్కినేని

**Give publicity to good work : Akkineni tells the media**

Hyderabad, Jan 5 (Prabhata Varta City Bureau) Padma Vibhushan Dr. Akkineni Nageswara Rao has said that while bad has the power of getting publicity on its own, good work needs to be publicized and the media should take that responsibility.

He has participated as the Chief Guest at the UNICEF Award Presentation programme held at the CESS auditorium in the city. He said it was with this view that Awards were being presented to the Channels for reports on the problems of girl children. He said the UNICEF awards have increased the responsibility of channels. . Nageswara Rap has appealed to the media to help women in progressing in all spheres. Stressing on the need for breast feeding of the child, he said mother's milk enhances the immunity and protects the child through out its life. Stating that mother is the guide for a human being through out his life, he said there was need to respect them.

Stating that some women hesitate to breast-feed their children for fear of damage to their physique, he said it was improper to think so. He said mother's milk guards the children from all epidemics.

Talking about the stiff competition prevailing among the TV channels, he said we have to be very cautious about what we say these days as even a single mistake inadvertently made got exposed. Stressing that competition helped growth, Nageswara Rao has recalled that he always used to say that he grew up as an actor because he had competition from N T Rama Rao. "I used to say that NTR was behind my growth in several meetings," he told the audience.

Stating that he has been partial towards women always, he said it was possibly because he acted the rolls of women during his stage days. He said we call our land the 'Mother Country' and our language the 'Mother Tongue' because of the importance we attribute to the mother. "It is the mother that tells the child who its father is," Nageswara Rao said.. He has congratulated the channels that were selected for receiving the UNICEF awards.

Karnataka former Governor Ms. Rama Devi in her speech has said that these awards were instituted to create awareness among the people on the discrimination being shown against women. She has expressed confidence that these awards were bound to create awareness among the people at least to some extent. She has promised to improve the awards further in future. She has said that Jury members had the arduous task of witnessing programmes for 27 hours to select the winners. She said while 18 channels were considered for the awards, 12 of them were news channels. She has announced the list of channels selected for the awards.

Assembly Deputy Speaker Mr. Nadendla Manohar has said that it was not enough if the government enacted some laws on girls' rights. He said the desired results could be achieved only when these acts were publicized and awareness was created among the people . He has congratulated the UNICEF for instituting these awards for bringing a change in the society.

CMS Director Vasanti has appreciated the way TV channels in the state were responding towards the problems of girls. UNICEF Field Officer Yogendra Mathur in his speech has said that these awards were instituted to bring to light the problems of women and girl children.

Blue Cross Chairperson Akkineni Amala in her speech has said that she was fascinated at the way the TV channels have responded to the problems of girl children. UNICEF Field officer VIkas Varma has invited the guests at the outset. Awards were later presented to the representatives of TV channels.

**Andhra Jyothy, 06/02/2011, Sunday**



ఏబీఎన్‌కు యునిసెఫ్ అవార్డు

- బాలికలపై డాక్యుమెంటరీకి దక్కిన బహుమతి

అక్కినేని నుంచి అవార్డు అందుకుంటున్న ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ శివప్రసాద్

**ABN gets UNICEF Award** (with photo)

Hyderabad, February 5 (Online): ABN Andhra Jyothy has received UNICEF Award. This award was presented for the animated promo produced and telecast by ABN Andhra Jyothy on the decreasing population of girls. Padma Vibhushan Akkineni Nageswara Rao has handed over this award to ABN Executive Editor Shiva Prasad. UNICEF and CMS have jointly organized the award presentation at Hyderabad on Saturday. Karnataka former Governor Rama Devi, Assembly Deputy Speaker Nadendla Manohar, UNICEF Hyderabad chief Dr. Yogendra Mathur, CMS Director Vasanti, Vikas Varma, Akkineni Amala and others have taken part in the programme. Akkineni Nageswara Rao who was the Chief Guest, presented the UNICEF awards. The Award Selection Committee has taken into consideration, documentaries and other programmes produced and telecast by TV channels on girl welfare between September and November last year. ABN Andhra Jyothy's promo on the decreasing girl population for its programme Vision 2020, has received the best award in the public service campaign category. Speaking on the occasion Assembly Deputy Speaker Mr. Nadendla Manohar has said that it was not sufficient if governments confine themselves to making laws, for bringing social transformation. He said awards also would be given to MLAs who raise the issues of girl children and other socially useful issues. He said he was touched when he has seen a girl studying eight standard sharing her mid day meal with her three-year-old brother during his visit to Mahabubnagar. He had felt then that every one in the government had failed when he say that scene, he added. He said such a situation could be averted only when decisions related to girls' education and development were earnestly implemented.

**Andhra Prabha, 06/02/2011, Sunday.**

ఆంధ్రప్రభ 2011- 6 - ఫిబ్రవరి. ఆదివారం

ఆదివారం 6, ఫిబ్రవరి 2011

## బాలికల సమస్యల పరిష్కారానికి మరింత కృషి అవసరం

### యునిసెఫ్ టివి అవార్డు ప్రదానోత్సవ సభలో నాదెండ్ల, అక్కినేని




**More efforts needed for solving girls' problems :** *Akkineni and Nadendla in UNICEF Award Presentation ( with photo)*

Hyderabad, Jan 5 (Andhra Prabha Correspondent): Speakers at the UNICEF 2011 Awards presentation programme held here, have expressed their appreciation about the competitive spirit being exhibited by the electronic media in exposing the evils in the society. They said a civil society could be built only when discrimination against the girl child was removed.

Cine hero Akkineni Nageswara Rao has attended the programme as the Chief Guest of the programme which was presided over by former Karnataka Governor Ms. Rama Devi. Assembly Deputy Speaker Nadendla Manohar was the special guest while social worker Amala

Akkineni, UNICEF representative Yogendra Mathur and CMS director P S Vasanti were the other guests of honour.

Speaking on the occasion, Dr. Akkineni lamented that the age-old discrimination against girl childen was still continuing. He has however appreciated that with the development of technology, electronic media came into existence and started telecasting reports on girls' problems in a realistic manner. He said because of the competition in the electronic media, several problems were finding solutions. He has appreciated UNICEF and CMS for presenting award to the media.

Assembly Deputy Speaker Nadendla Manohar has said that mere enactment of legislations was not enough for bringing social transformation. He said solutions were being found at least to some extent because of the exposure of problems by the electronic media.

Rama Devi who was the chairperson of the Jury which examined the programmes on girl children and selected the channels for the awards has announced the names of the award winning channels.

**Award winning channels**

HMTV got the award for telecasting programmes for more number of hours on the problems of girl children. Vanita TV received the award for its programme 'Amma Uttaram' while G TV received a special jury award for telecasting a special programme on girl children's problems. ETV – 2 was selected for the Jury Special Award for its programme 'Akka Amma.' Door Darshan's serial 'Nivedita' and short film 'Sanghavi Sahasam' a short film also were selected for the awards. TV Anchor Soujanya was adjudged the best anchor for her story 'Avamanava Sambandhalu' in Maha TV. TV – 9's programme on creating awareness among HIV infected girls, N TV's programme 'Chittithallli Kshemam,' Vanita TV's 'Kante Koothurne Kanaali' programme and TV 5's debate on girls' problems were the other award winning programmes. ABN (Andhra Jyothy) was named for the award for telecasting thought-provoking programme Vision 2020. The awards were presented by Akkineni Nageswara Rao and Nadendla Manohar. Apart from the representatives of UNICEF and CMS, representatives of several voluntary organizations have also participated in the programme.

**Sakshi, 06/02/2011, Sunday**.

# కనుపాపల రెప్పలివి

## యునిసెఫ్ జండర్ సెన్సిటివిటీ అవార్డ్స్ 2011 ప్రదానం

సిటీబ్యూరో, న్యూస్‌లైన్: యునిసెఫ్, సీఎంఎస్ సంయుక్త ఆధ్వర్యంలో 'యునిసెఫ్ అవార్డ్స్ 2011 ఫర్ జండర్ సెన్సిటివ్ ప్రోగ్రామ్స్ ఇన్ తెలుగు టీవీ చానల్స్' అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. శనివారం బేగంపేట్‌లోని సెస్ ఆడిటోరియం దీనికి వేదికయింది. ప్రైం టైంలో (సాయంత్రం 7 నుంచి రాత్రి 11గంటల వరకూ) ప్రసారం చేసే కార్యక్రమాల్లో జండర్ సెన్సిటివిటీ పాటించిన కార్యక్రమాలు, చానల్స్‌కి అవార్డులను అందించారు. పద్మవిభూషణ్ అక్కినేని నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యూరీ చైర్మన్‌గా కర్ణాటక మాజీ గవర్నర్ డాక్టర్ వీఎస్ రమాదేవి వ్యవహరించారు. 'మోస్ట్ జండర్ సెన్సిటివ్ చానల్'గా 'హెచ్‌ఎంటీవీ' నిలిచింది. బాలికల ఇబ్బందులపై డాక్యుమెంటరీలు రూపొందించిన 'చిల్డ్రన్ యాజ్ మీడియా ప్రొడ్యూసర్స్' చిన్నారులు తమ అనుభవాలను పంచుకున్నారు. టీవీ మధుప్రియ గానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ నాదెండ్ల మనోహర్, యునిసెఫ్ హైదరాబాద్ చీఫ్ డాక్టర్ యోగేంద్ర మాథుర్, సీఎంఎస్ సెంటర్ డైరెక్టర్ పీఎన్ వాసంతి, బ్లూక్రాస్ చైర్‌పర్సన్ అక్కినేని అమల పాల్గొన్నారు.



అవార్డు విన్నర్స్‌తో అతిథులు...


కార్యక్రమంలో అమల ప్రసంగం

### అవార్డుల వివరాలు...

అవార్డ్ ఫర్ డాక్యుమెంటరీ- కన్నీటి కంటిపాపలు(హెచ్‌ఎంటీవీ), పబ్లిక్ సర్వీస్ క్యాంపెయిన్- విజన్ 2020(ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), ఇంటరాక్టివ్ ప్రోగ్రామ్- మైనర్ బాలికలతో మరణమృదంగం(టీవీ5), వెల్ రీసర్చ్ ప్రోగ్రాం- కంటే కూతుర్నే కనాలి(వనితటీవీ), టాపికల్ ఇష్యూ- చిట్టితల్లి క్షేమం(ఎన్‌టీవీ), రిపోర్టింగ్- హెచ్‌ఐవీ ఇన్ఫెక్టెడ్ గర్ల్స్ ఎడ్యుకేషన్(టీవీ9), ప్రెజెంటర్ - యాంకర్ సౌజన్య (మహాన్యూస్), సీరియల్ అండ్ షార్ట్ ఫిలిం- నివేదిత(సీరియల్), సంఘవి సాహసం-షార్ట్‌ఫిలిం, (దూరదర్శన్-సప్తగిరి), మోటివేటింగ్ స్టోరీ-అక్కఅమ్మ(ఈటీవీ2), హైలైటింగ్ డార్మెంట్ ఇష్యూ-అమ్మాయిలకు అది ప్రమాదమే (జీ 24 గంటలు), స్పెషల్ జ్యూరీ అవార్డ్-అమ్మకు ఉత్తరం(వనితటీవీ).


సాంస్కృతికం...

Saakshi - Feb -6- 2011.

**UNICEF GENDER SENSITIVIE AWARDS 2011 PRESENTED** ( WITH THEE PHOTOS)

City bureau ( news line : CESS Auditorium Begumpet is the venue for the colourful presentation of UNICEF Awards 2011 for Gender Sensitive Programmes in Telugu TV Channels.Awards were presented to those channels telecast programmes on gender sensitivity during prime time (between 7pm and 11pm) Padma Vibhyushan Akkineni Nageswara Rao was he chief gurest. Former Karnataka Governor Dr V S Rama Devi was the Jury Chairperson for the selection of Awards. HMTV gor the award for most gender sensitive channel. Girls who produced short films shared their experiences as children as media producers. Deputy Speaker Nadendla Manohar, UNICEF Hyderabad Chief Dr. Yogender Mathur, CMS Director PN Vasanti, Blue Cross Chairpeson Akkineni Amala were also present .

**Details of Awards:**

Awards for Documentary - Kanneti Kantipapapalu (HMTV); Public Service Campaign - Vision 2020 ( ABN Andhra Jyothy); Interactive Programme- Minor Balikalatho Marana Mrudangam ( TV 5); Well Research Programme Kante Kuturne Kanali ( Vanita); Topical issue – Chitti Talli Kshemam ( NTV); Reporting- HIV inflicted girls (TV9); Presenter- Anchor Soujanya (Mahaa News); Serial and short film- Doordarshan Saptagiri; Motivating Storyu- Akka Amma ( ETV2); Highlighting Dormant issue- Ammayilaku Adi pramadame ( Zee 24 gantaly); Special Jury Award – Ammaku Vuttaram ( Vanita).

**The HINDU, 06/02/2011, Sunday.**

The HINDU 06/02/2011, Sunday

# Girl child issue: rise in primetime telecast

## HMTV bags UNICEF award for gender-sensitive programmes among Telugu news channels

Staff Reporter

**HYDERABAD:** An UNICEF report on gender-sensitivity in local language electronic media recorded a six-fold increase in primetime telecast of television channels with focus on the issue of the girl child.

The report, released in tandem with the presentation of UNICEF Awards 2011 for 'Gender Sensitive Programmes in Telugu TV Channels', organised by the Centre for Media Studies on Saturday, found that time allotted for the issue by 18 chosen channels had gone up from 846 minutes in 2009 to 5,244 minutes in 2010.

A total of 531 programmes of over 87 hours were telecast with focus on girl child during the 100 days between September 1, 2010 and December 11, 2010, during which the jury monitored the prime time slot of 7 p.m. to 11 p.m. of all the channels.

The jury of six, headed by former governor of Karnataka and Himachal Pradesh V.S. Rama Devi, chose HMTV as the 'Most Gender-Sensitive Channel' for its 'uniformity in content and quality in each and every programme'.

It telecast the highest number of programmes on the girl child at short-listing and nomination levels, apart from maintaining gender-sensitivity in other programmes too, the jury noted.

In all, 13 awards were given away, including three special awards by the jury. Other members of the jury included writer C. Mrinalini, former Vice-Chancellor of Potti Sreeramulu Telugu University A. Manjulatha, retired Deputy Director of Doordarshan R.A. Padmanabha Rao, Dean, S.N. School of Communications, University of Hyderabad, Vinod Pavarala, and Chief Editor of the State-run Andhra Pradesh journal G. Vallishwar.

Deputy Speaker of the State Legislative Assembly N. Manohar, who presented the awards alongside silver screen doyen Akkineni Nageswara Rao, shared his idea of instituting an award for legislators who were proactive in the Assembly on women's issues.



**SENSITIVE:** *V.S. Rama Devi, former Governor of Karnataka, Akkineni Nageswara Rao and Deputy Speaker Nadendla Manohar presenting the Award for Best News Presenter to S. Soujanya from Mahaa Television during the UNICEF Awards 2011 on Saturday.* – PHOTO: M. SUBHASH

| Award | Channel | Programme |
|---|---|---|
| Documentary | HMTV | 'Kanneeti Kanti Paapalu' |
| Public Service Campaign | ABN Andhra Jyothy | 'Vision 2020' |
| Interactive Programme | TV5 | 'Minor Baalikalatho Marana Mrudangam' |
| Well-researched Programme | Vanitha | 'Kante Kathurne Kanali' |
| Topical Issue | NTV | 'Chittitalli Kusumam' |
| Reporting | TV9 | 'HIV-infected girls' education' |
| Presenter | Soujanya (MAHAA News) | 'Vaamanaala Sambandhalu' |
| Serial and Short Film | Doordarshan Saptagiri | 'Nivedita' and 'Sanghavi Saahasam' |

| Award | Channel | Programme |
|---|---|---|
| Jury Special Award for Motivating Story | ETV | 'Akka Amma' |
| Jury Special Award for Highlighting A Dormant Issue | Zee 24-Gantalu | 'Ammayiloku Adi Pramadame' |
| Jury Special Appreciation Award | Vanitha | 'Ammaku Uttaram' |

### Change in attitude

Change in society's attitude towards women cannot be effected wholly through laws, he noted, and commended the initiative of UNICEF in instituting the awards.

Chairperson of the jury V.S. Rama Devi shared her experience of screening the programmes and noted that the Doordarshan was the only channel that telecast a serial on the issue.

Mr. Nageswara Rao released the UNICEF report and said the awards will encourage electronic media towards a healthy competition for a worthy cause.

Child-producers whose short-films were picked from the UNICEF sponsored camp 'Children as Media Producers' were also felicitated.